మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 110 | ఆదివారం | 05 - 10 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి



3లో..

# గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు పోరాడుదాం



- గుండ్రేవుల ప్రాజెక్టు జిల్లాకు గుండెకాయ వంటిది
- కర్నూలుకు తాగునీరు, రైతులకు సాగునీటి ఆవశ్యకత గుర్తించాలి
- నవంబర్‌లో ప్రాజెక్టు సాధనకు కర్నూలులో దీక్ష

- కేపీయస్ అధినేత ఎం.శ్రీహర్ష



మనగళం, సి.బెళగల్ : మండల పరిధిలోని తుంగభద్ర నదిపై గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేలా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి పోరాడుతామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండల కేంద్రం సి.బెళగల్ తో పాటు సంగాల గ్రామ రైతులతో గుండ్రేవుల ప్రాజెక్టు ఆవశ్యకతపై చర్చించారు. అనంతరం తుంగభద్ర నది వద్ద గుండ్రేవుల ప్రాజెక్టు ప్రతిపాధిత ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా కోడుమూరులోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో ప్రజా సంఘాల నాయకులతో సమావేశమై, ప్రాజెక్టు ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో మన ప్రాంతం ఉందని, ఎందరో హేమాహేమీలు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించినా ప్రయోజనం శూన్యమైందని ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి కొనసాగుతున్న వెనుకబా టుతనానికి ఇప్పటికైనా పాలకులు, ప్రజలు ఒక్కటై మన ప్రాంతం కోసం పోరాడాల్సిన అవస రం ఉందని పిలుపునిచ్చారు. వచ్చే నెలలో కర్నూలు నగరంలో ప్రజలు, రైతులు, యువత, విద్యార్థులతో కలిసి గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా కర్నూలు నగరానికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడమే కాకుండా, జిల్లా రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టు జిల్లాకు గుండెకాయ వంటిదని, పాలకులు, రైతులు, యువత, విద్యార్థులు అందరూ గుర్తించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కేపీయస్ సభ్యులు హరినాథ్ గౌడ్, సి.హెచ్. శ్రీనివాసులు, సురేష్, సోమశేఖర్, వెంకట్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



### ఒకవైపు శాంతి చర్చలు..

# బాంబుల వర్షం

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శాంతి ప్రణాళికకు హమాస్ సుముఖత
- ఒప్పందంలోని మొదటి దశ అమలుకు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్

మన గళం, ఇంటర్నెట్ డెస్క్:గాజాలో శాంతిస్థాపన కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలు ఫలించే సూచనలు కనిపిస్తున్న వేళ కూడా, ఇజ్రాయెల్ తన దాడులను ఆపలేదు. శనివారం గాజాపై జరిపిన దాడుల్లో ఆరుగురు పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిణామం శాంతి ప్రక్రియపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తోంది. స్థానిక అధికారుల కథనం ప్రకారం, గాజా సిటీలోని ఒక ఇంటిపై జరిగిన దాడిలో నలుగురు, దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్‌లో జరిగిన మరో దాడిలో ఇద్దరు మరణించారు.

2 లో..



# ఘన సత్కారం

(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,ట్రాన్స్ పోర్ట్ రెవెన్యూ జీ.పీ. యలమంచలి బాలాజీకి ఘన సత్కారం అందింది. శనివారం నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో ఉన్న సుమన్ టీవీ స్టూడియోలో ఈ కార్యక్రమం జరిగింది. ఏ.పీ.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర జీ.పీ.బాలాజీకి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారిరువురు పలు అంశాలపై చర్చించారు.



### అధికారులతో డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర

# మర్యాదపూర్వక భేటీ




(మన గళం,కర్నూలు కలెక్టరేట్) : ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర శనివారం జిల్లా ఉన్నతాధికారులతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. నగరంలోని స్థానిక కలెక్టరేట్ లో ఉన్న డీఆర్.ఓ, డీ.ఈ.ఓ. కార్యాలయాల్లోని అధికారుల ఛాంబర్లలో డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర డీ.ఆర్.ఓ.వెంకట నారాయణమ్మ, డీ.ఈ.ఓ. శ్యామ్యూల్ పాల్ లను కలిసి శాలువాలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా అధికారులు డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రను అభినందించారు. కార్పొరేషన్ పరిధిలోని పలు విభాగాల్లో సమస్యల పరిష్కారం,చేపట్టాల్సిన ప్రగతిపై చర్చించారు.

### దేశ రక్షణ కోసం భారత్

# ఏ హద్దులనైనా మీరుతుంది

- భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



మన గళం, న్యూఢిల్లీ : పాకిస్థాన్ ను ఉద్దేశించి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ) మరో సారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుందని ఆయన గట్టిగా చెప్పారు. దేశ పౌరుల భద్రతకు, దేశ సమగ్రతకు ముప్పు పొంచి ఉంటే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకు దిగుతామో ఇప్పటికే నిరూపించామని అన్నారు. 2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్, ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ అందుకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కార్యక్రమంలో

2 లో..

## సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది



- 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు, పవన్, లోకేశ్, మాధవ్
- సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందన్న సీఎం చంద్రబాబు

మన గళం, విజయవాడ : తమది పేదల ప్రభుత్వం అని, ప్రతి పేదవాడి జీవితంలో మార్పు తీసుకురావడం లక్ష్యంగా పని చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా దేశంలో ఎక్కడా లేని సంక్షేమం ఆంధ్రప్రదేశ్‌లో అందిస్తున్నామని పేర్కొన్నారు. విజయవాడ సింగ్‌నగర్‌లో జరిగిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం

2 లో..

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన

- ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా ఆర్థిక సాయం
- ఎంపీ బస్తిపాటి నాగరాజు



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్.సిరి, పాణ్యం ఎమ్మెల్య గౌర చరితారెడ్డితో కలిసి ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కలిపించేందుకు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. గత వైసీపీ

2 లో..

### భారత్‌కు మరిన్ని

# ఎస్-400 వ్యవస్థలు

- ఇంకొన్ని - 400 వైమానిక రక్షణ వ్యవస్థలను కొనుగోలు చేసే యోచనలో భారత్!



మన గళం, న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వైమానిక రక్షణ క్షిపణి వ్యవస్థలు బాగా పనిచేసినందున, రష్యా నుంచి భారత్ మరిన్ని ఎస్-400 వైమానిక రక్షణ వ్యవస్థలను కొనుగోలు చేసిన యోచనలో ఉంది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఈ ఆయుధ వ్యవస్థ అత్యంత ప్రభావవంతంగా పనిచేసినందున ఈ విషయాన్ని భారత్ పరిశీలిస్తోందని రక్షణ వర్గాలు తెలిపాయి. ఈ డిసెంబర్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించే సందర్భంగా చర్చల్లో ఈ కొనుగోలు ప్రతిపాదన కీలక అంశంగా ఉండవచ్చని తెలుస్తోంది. 2018 అక్టోబర్‌లో భారత్, రష్యాతో 5 బిలియన్ డాలర్ల ఒప్పందం కుదుర్చుకుని 5 ఎస్-400 గగన రక్షణ

2 లో..

# ఒకవైపు శాంతి చర్చలు.. బాంబుల వర్షం



బందీల విడుదల, యుద్ధ విరమణ లక్ష్యంగా ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ఒప్పందానికి హమాస్ సానుకూలంగా స్పందించిన కొద్ది గంటల్లోనే ఈ దాడులు జరగడం గమనార్హం. అంతకుముందు, ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికకు హమాస్ అంగీకారం తెలపడంతో, ఇజ్రాయెల్ కూడా ఒప్పందంలోని మొదటి దశను తక్షణమే అమలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ప్రకటించింది. బందీల విడుదలను ఈ దశలో చేపట్టనున్నారు. ఈ పరిణామాలపై డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, "హమాస్ శాశ్వత శాంతికి సిద్ధంగా ఉందని నేను నమ్ముతున్నాను. బందీలను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి ఇజ్రాయెల్ తక్షణమే గాజాపై బాంబు దాడులను ఆపాలి" అని తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో పిలుపునిచ్చారు. ఇది కేవలం గాజాకు సంబంధించింది మాత్రమే కాదని, మధ్యప్రాచ్యంలో దీర్ఘకాల శాంతికి సంబంధించిన విషయమని ఆయన వివరించారు.

ట్రంప్ విజన్‌కు అనుగుణంగానే యుద్ధాన్ని ముగించడానికి తాము సహకరిస్తామని నెతన్యాహు కార్యాలయం తెలిపింది. అయితే, ఒకవైపు బందీల కుటుంబాలు యుద్ధాన్ని ఆపాలని ఒత్తిడి చేస్తుండగా, మరోవైపు సంకీర్ణ ప్రభుత్వంలోని తీవ్రవాద వర్గాలు దాడులను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాయి. దీంతో నెతన్యాహు తీవ్రమైన రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. 2023 అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడితో ఈ యుద్ధం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఆ దాడిలో 1,200 మంది ఇజ్రాయెల్ పౌరులు మరణించగా, 251 మందిని బందీలుగా తీసుకెళ్లారు. అప్పటి నుంచి ఇజ్రాయెల్ జరుపుతున్న సైనిక చర్యలో గాజాలో 66,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు అక్కడి ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు.

## దేశ రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుంది

ఆయన మాట్లాడారు. పాకిస్థాన్ భూభాగంలో భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసినప్పుడు తాము మతం చూడలేదని, కానీ పహల్గాంలో పౌరులను మతం అడిగి చంపారని రాజ్‌నాథ్ మండిపడ్డారు. తమ ప్రభుత్వం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుందని, సైన్యం జోలికిగానీ, సాధారణ పౌరుల జోలికిగానీ వెళ్లలేదని రాజ్‌నాథ్ చెప్పారు. మేం ఆ పని చేయాలనుకుంటే ఎప్పుడో చేసేవాళ్లమని, కానీ తాము అలా చేయలేదని అన్నారు.

## భారత్‌కు మరిన్ని ఎస్-400 వ్యవస్థలు

క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేసింది. అమెరికా ఈ ఒప్పందం కారణంగా కౌంటరింగ్ అమెరికాస్ అడ్వర్సరీస్ శాంక్షన్స్ యాక్ట్ కింద ఆంక్షలు విధించవచ్చని హెచ్చరించినప్పటికీ ఈ ఒప్పందం కొనసాగింది. ప్రస్తుతం మూడు స్క్వాడ్రన్‌లు భారత్‌కు సరఫరా అయ్యాయి. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌ను మరిన్ని ఎస్-400 వ్యవస్థల కొనుగోలు గురించి ఆయన్ను ప్రశ్నించగా, ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. "ఈ వ్యవస్థ చాలా బాగా పనిచేసింది. మరిన్ని ఇలాంటి వ్యవస్థల అవసరం ఉంది. ఎన్ని కొనాలనే అంశానికి ఎలాంటి పరిమితి లేదు. అయితే, మరిన్ని కొనుగోలు చేయాలనే ప్రణాళికల గురించి అనే వివరాలపై నేను మాట్లాడటం లేదు" అని ఏపీ సింగ్ అన్నారు. 2018లో జరిగిన ఒప్పందం ప్రకారం, ఐదు ఎస్-400 స్క్వాడ్రన్‌లలో మరో రెండు స్క్వాడ్రన్‌ల డెలివరీ కోసం భారత్ కూడా వేచి ఉంది. మొదటి మూడు స్క్వాడ్రన్‌లను ఇప్పటికే స్వీకరించింది. కార్యాచరణలో మోహరించింది. నాలుగో స్క్వాడ్రన్ డెలివరీకి ముందు, రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైంది. దీంతో భారత్ కోసం ఉద్దేశించిన వ్యవస్థలు బహుశా యుద్ధంలో ఉపయోగించి ఉండవచ్చు. రష్యా ఇప్పుడు వచ్చే ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రెండు వ్యవస్థలను డెలివరీ చేస్తామని హామీ ఇచ్చింది.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన



ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు ఇచ్చి ట్యాక్స్ ల పేరు తో రూ.20 వేలు లాక్కుందన్నారు. ఉచిత బస్సు వల్ల ఆటో డ్రైవర్లు నష్టపోకుండా ఒకో ఆటో డ్రైవర్ కు రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ సీ.ఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందిన వారు వాటి గురించి ఇతరులకు తెలియజేస్తు ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్ , జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, రవాణా శాఖ అధికారులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.


# సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది



ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రూ.436 కోట్లను 2.9 లక్షల ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లు ఎక్కువగా పేదవారేనని, వారికీ ఆర్థిక సాయం అందించడమే ఈ పథకం ఉద్దేశమని సీఎం తెలిపారు. "ఏడాదికి రూ.15,000 సాయం ఇవ్వడం వల్ల వారికి కొంత ఊరట లభిస్తుంది. ఇది పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే చర్య" అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. "చెప్పిన పని చెప్పినట్లు చేసే ప్రభుత్వం కూటమిదే, ఎవరికి లంచాలు ఇవ్వకుండానే అర్హులందరి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి" అని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో రహదారులు గుంతలతో నిండిపోయాయని, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని చంద్రబాబు మండిపడ్డారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.2,000 కోట్లు ఖర్చుపెట్టి రహదారులను బాగు చేశామని చంద్రబాబు వివరించారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, భవిష్యత్తులో ర్యాపిడో, ఉబర్ తరహాలో కొత్త యాప్ తీసుకువచ్చి డ్రైవర్లకు మెరుగైన వ్యాపారావకాశాలు కల్పిస్తామని భరోసానిచ్చారు. ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో ఉన్న అమ్మాయిలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుతోందని చెప్పారు. "స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ అయింది. రాష్ట్రంలో మహిళలు ప్రతి రంగంలో రాణిస్తున్నారు" అని అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ వ్యవస్థను తీసుకొచ్చాం. దీని ద్వారా 750 ప్రభుత్వ సేవలు నేరుగా ప్రజలకు అందుతున్నాయి. సాంకేతికతను పేదల కోసం ఉపయోగించడం మా ప్రభుత్వ లక్ష్యం" అన్నారు. యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకం కింద ప్రతి పేద కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా రక్షణ అందించే ప్రణాళికను అమలు చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచడం, అదే మా సిద్ధాంతం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది" అని ఆయన స్పష్టం చేశారు. "గత ఐదేళ్లు విధ్వంస కాలం. దుర్మార్గులు అధికారంలో ఉంటే అభివృద్ధి శూన్యం. ప్రజలు అలాంటి శక్తులు తిరిగి రాకుండా కాపాడుకోవాలి" అన్నారు.

# ఆటోలపై కొటేషన్లు చదువుతా
# వారి మనస్సు ఏంటో అర్థమవుతుంది

- ఆటో డ్రైవర్లు ఇంట్లో ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా నవ్వుతూ పలకరిస్తారన్న మంత్రి లోకేశ్
- ఆటో డ్రైవర్ల నిజాయితీ గురించి ప్రశంసలు



మన గళం, విజయవాడ : విజయవాడ సింగ్‌నగర్‌లో జరిగిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఆటో డ్రైవర్ల కృషిని ప్రశంసించారు. ప్రజలతో నిత్యం మమేకమై ఉండే వృత్తి ఇదేనని, ఆటో డ్రైవర్లు గ్రామస్థాయి నుంచి దేశ రాజకీయాల దాకా చర్చించే ప్రజానేతలుగా నిలుస్తారని తెలిపారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ "ఇంట్లో ఎన్ని ఇబ్బందులు ఉన్నా నవ్వుతూ పలకరిస్తారు ఆటో డ్రైవర్లు. ఎవరికి ఏ అత్యవసర ప్రయాణం ఉన్నా ఠక్కున గుర్తుకొచ్చేది వారే. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే శక్తి ఆటో డ్రైవర్లకు ఉంది" అని పేర్కొన్నారు. ఆనాడు దివంగత ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసుకుని ప్రజల మధ్యకు వెళ్లినట్లు, నేడు ఆటో డ్రైవర్లు అదే స్ఫూర్తితో సమాజానికి సేవ చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. "నేను కూడా ఆటో వెనక ఉన్న కొటేషన్లు చదువుతుంటా. వాటిలోని మాటలు చూస్తుంటే వారి మనసు ఎంత పెద్దదో అర్థమవుతుంది" అని లోకేశ్ అన్నారు. ఆటో డ్రైవర్ల నిజాయితీ గురించి ప్రశంసలు: ఆటో డ్రైవర్లు ఎవరైనా ప్రయాణికుడు ఏ వస్తువు మరిచిపోయినా దాన్ని వెంటనే పోలీసులకు అందజేస్తారన్న మంచి గుణాన్ని మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "వారికి కేవలం వృత్తి మాత్రమే కాదు, సేవా భావన కూడా ఉంది" అని చెప్పారు. కూటమి ప్రభుత్వ సంకల్పం - ఆటో డ్రైవర్లకు భరోసా: "ప్రజలకు మెరుగైన సేవ చేసే ఆటో డ్రైవర్ల రుణం తీర్చుకోవడం మా ప్రభుత్వ లక్ష్యం. ఆర్థిక ఇబ్బందులు ఎంతున్నా, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం" అని అన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో డ్రైవర్లపై భారీ ఛార్జీలు, గ్రీన్ ట్యాక్స్ వంటి భారం మోపారని, కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించి డ్రైవర్లకు ఊరట కల్పించిందని గుర్తు చేశారు. రోడ్ల మరమ్మతులకు రూ. 2,000 కోట్లు ఖర్చు: వాహనదారుల సౌకర్యార్థం కూటమి ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టి రహదారి గుంతలకు మరమ్మతులు చేపట్టిందని మంత్రి తెలిపారు. "వైఎస్సార్సీపీ పాలనలో రోడ్లు దెబ్బతిన్నాయి, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది" అన్నారు. మహిళలు కూడా ఆటో నుంచి అంతరిక్షం వరకూ రాణిస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు. ప్రజల రుణం తీర్చుకోవటమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఆటో డ్రైవర్లు ప్రజల సేవలో ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు. "వీరి నవ్వు, నిజాయితీ, చైతన్యం రాష్ట్రానికి బలం. అందుకే ప్రభుత్వం ఈ వర్గం సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోంది" అని ఆయన వ్యాఖ్యానించారు.

# ముంచుకొస్తున్న 'శక్తి' తుపాను ముప్పు!

- అరేబియా సముద్రంలో తుపానుగా మారిన వాయుగుండానికి 'శక్తి' పేరు
- ఈ సంవత్సరం అరేబియా సముద్రంలో ఏర్పడిన తొలి తుపాను



మన గళం, అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం గురువారం సాయంత్రం ఒడిశాలో గోపాల్‌పూర్ సమీపంలో తీరం దాటింది. ఆ సమయంలోనే తీరం వెంబడి గరిష్ఠంగా గంటకు 75 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. శుక్రవారం ఉదయానికి ఇది వాయుగుండంగా బలహీనపడింది. ఇది ఉత్తర - వాయవ్య దిశగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా కదులుతూ శనివారం నాటికి తీవ్ర అల్పపీడనంగా బలహీనపడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు అరేబియా సముద్రంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుపానుగా రూపాంతరం చెందింది. దీనికి 'శక్తి'గా ఐఎండీ నామకరణం చేసింది. శనివారం నాటికి ఇది తీవ్ర తుపానుగా బలం పుంజుకుంటుందని అంచనా వేసింది. ఈ సంవత్సరం అరేబియా సముద్రంలో తొలి తుపాను ఏర్పడనుందని భారత వాతావరణశాఖ శుక్రవారం వెల్లడించిన విషయం తెలిసిందే. ద్వారకకు నైరుతి దిశగా 240 కిలోమీటర్లు, పోర్‌బందర్‌కు పశ్చిమం వైపుగా 270 కిలోమీటర్ల దూరంలో అరేబియా సముద్రంలో ఈ అల్పపీడనం ఏర్పడింది. అనంతరం అది వాయుగుండంగా బలపడి గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ఇది ప్రస్తుతం తుపానుగా మారింది. ప్రపంచ వాతావరణ సంస్థ ఆదేశాల ప్రకారం హిందూ మహాసముద్రం తీర ప్రాంతం కలిగిన 13 దేశాలు తుపాను పేర్లను నిర్ణయిస్తాయి. భారత్?తో పాటుగా బంగ్లాదేశ్, ఇరాన్, మాల్దీవులు, మియన్మార్, ఒమన్, పాకిస్థాన్, ఖతార్, సౌదీ అరేబియా, శ్రీలంక, థాయిలాండ్, యూఏఈ, యెమెన్ దేశాలకు ఆ అవకాశం ఉంది. కొన్ని తుపానుల ప్రభావం వారం కన్నా ఎక్కువ రోజులు ఉంటాయి. అదే సమయంలో మరో తుపాను వస్తే గనక ఎలా అని ఆలోచించి వాటికి పేర్లు పెట్టడం ప్రారంభించారు. ఈ సారి 'శక్తి' పేరును శ్రీలంక పెట్టింది. ఒక్కో తుపానుకు ఒక్కో పేరు పెడితే డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు, మీడియాకు, సాధారణ ప్రజలకు ఇది ఫలానా తుపాను అని గుర్తుండి పోతుంది. అంతేకాకుండా అధికారులు ఆ పేరుతో ప్రజలను అప్రమత్తం చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ పేర్లు వీలయినంత చిన్నగా, సులభంగా పలికే విధంగా ఉండాలనే నిబంధన కూడా ఉంది మరి. ఇది ఉత్తర హిందూ మహా సముద్రంపై గరిష్ఠంగా గంటకు 60 కిలోమీటర్ల ఉపరితల వేగంతో గాలులు వీచే తుపాన్లకు నామకరణం చేస్తుంది. పేర్ల పెట్టేందుకు అక్షర క్రమం ఆధారంగానే ఒక్కో దేశం ఓ తుపానుకు పేరును సూచిస్తుంది. ప్రతి సారి ఆ పేరు కొత్తగా ఉండాలి, అలాగే మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలి. పేరు 8 అక్షరాలకు మించి ఉండరాదు. అది ఏ సభ్య దేశానికీ అభ్యంతరకరంగానూ ఉండకూడదు. ఏ వర్గం ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉండరాదు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## మరుగుదొడ్లను మరమ్మతులు చేయించాలి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని రెండవ వార్డు ఖల్లా వీధి నందు సామూహిక మరుగుదొడ్లను మరమ్మత్తులు చేయించి ఉపయోగంలోకి తేవాలని సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎం డి షరీఫ్, నగర నాయకులు ఎస్ డి ఖాజా పాషా చాంద్ బాషా లు డిమాండ్ చేశారు. మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉండంతో స్థానికులు గొర్రెలను, పోటెల్లను అక్కడ ఉంచుతున్నారన్నారు. ప్రజాధనాన్ని అనవసరంగా ఖర్చు చేస్తున్నారే తప్పా ప్రజలకు ఉపయోగపడడం లేదన్నారు. డివైడర్లు ఉన్న చోట పడగొట్టి కొత్తవి కడుతున్నారని, గోడలకు రంగులు పూస్తున్నారని, వీటితో ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల ఉపాధి కోసం, ప్రజల మౌలిక సదుపాయాల కోసం ఖర్చు పెడితే బాగుంటుందన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్, పాలకమండలికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత వీరిపై ఉందని తెలియజేశారు. ఇప్పటికైనా రెండవ వార్డు సామూహిక మరుగుదొడ్లు తెరిపించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రజలను సమీకరించి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.

## 6న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో అక్టోబర్ 06 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు సూచించారు.

## పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

- మొండి బకాయిదారులపై చర్యలు తీసుకోండి
- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరపాలక సంస్థకు రావాల్సిన ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శనివారం ఆయన స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిూస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, అడ్మిన్, అమినిటీస్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను రూ.96.28 కోట్లు, తాగునీటి కొళాయి చార్జీలు రూ.15.05 కోట్ల డిమాండ్ ఉందని తెలిపారు. ప్రతి విభాగాధికారి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పన్ను వసూళ్లపై పూర్తి దృష్టి సారించాలని ఆదేశించారు. మొండి బకాయిదారులపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇందులో ఎటువంటి జాప్యం తగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇన్‌చార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఎం.ఈ. మనోహర్ రెడ్డి, ఆర్.ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంబరాలు




మనగళం, కర్నూలు సిటీ : కూటమి సర్కార్ 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం కింద ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఏటా రూ. 15 వేలు అందజేసిన నేపథ్యంలో శనివారం డ్రైవర్లు సంబరాలు చేసుకున్నారు. ఈ మేరకు కర్నూల్ 4 వార్డ్ టీడీపీ ఇంచార్జ్ ఊట్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో డ్రైవర్లు సంబరాలు చేసుకున్నారు. 4 వ, వార్డ్ లో దాదాపు 42 మంది ఆటో డ్రైవర్లు లబ్ది పొందారని ఊట్ల రమేష్ బాబు తెలిపారు. ఊట్ల రమేష్ బాబు, ఆటో డ్రైవర్లు, వార్డు టీడీపీ భూతు ఇంచార్జ్ లు, స్థానికుల సీఎం చంద్రబాబు నాయుడితోపాటు నారా లోకేష్, మంత్రి టీజీ. భరత్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి క్షీరాభి షేకం చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న రూ. 15వేలు ఆర్థిక సాయం డ్రైవర్లకు ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఊట్ల రమేష్ బాబు సంతోషం వ్యక్తం చేశారు

## అంబేడ్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన దుండగులను అరెస్టు చేయాలి



మనగళం, కర్నూలు సిటీ : చిత్తూరు జిల్లా, వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు నిరసన తెలిపారు. కర్నూల్ న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న సుందరయ్య జంక్షన్ లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేవీపీఎస్ నగర అధ్యక్షులు జి యేసు రాజు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనందబాబు, నగర కార్యదర్శి ఎం భాస్కర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ అబ్దుల్లా, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఇ నాగరాజు మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి నిప్పు పెట్టడం రాజ్యాంగ ద్రోహం అని, ఇది దుండగుల చర్య కాదు మత ఉన్మాదుల దాష్టికమన్నారు. మరణించిన అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి, ప్రశ్నించే తత్వాన్ని అడ్డుకోవాలనే కుట్ర చేస్తున్నారన్నారు. జీవం బతికున్నంత వరకు అంబేద్కర్ భావజాలం బతికే ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి రాఘవేంద్ర, కేవీపీఎస్ నగర ఉపాధ్యక్షులు చిన్న రోషి, సహాయ కార్యదర్శి చిన్న ఆనంద్, రామాంజనేయులు, నాయకులు రమేష్, జమ్మన్న, సూరిబాబు, పిఎన్ఎం జిల్లా నాయకులు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

– జడ్జి లీలా వెంకట శేషాద్రి





మనగళం, కర్నూలు సిటీ : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకట శేషాద్రి సూచించారు. కల్లూరు ముజాఫర్ నగర్ లోని కమిటీ భవన్ లో శనివారం నల్సా పథకంపై " న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంపు" నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, ఆకృత్యాలు, బాల్యవివాహాలు, దళిత గిరిజనులపై అత్యాచారాలు, కుల దూషనలు, దాడులను అరికట్టాలంటే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. బుడగ జంగాల ప్రజలు తమ పిల్లలకు బాల్య వివాహాలు జరప కుండా చూడాలన్నారు. బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులపై, ప్రోత్సాహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నల్సా( గిరిజన హక్కుల రక్షణ మరియు అమలు) పథకం 2015, నల్సా (సంవాద్-అట్టడుగు వర్గాలకు చెందిన, బలహీన వర్గాలకు చెందిన సంచార తెగలకు, బుడగ జంగాల వారికీ న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడం) పథకం, 2025, నల్సా (ఆశా-పిల్లల కోసం పిల్లల-స్నేహపూర్వక చట్టపరమైన సేవలు-బాల్య వివాహాలను నిర్మూలించడం-2025 , నల్సా (జాగృతి - గ్రాస్ రూట్స్ సమాచారం, పారదర్శకత చొరవ కోసం న్యాయం అవగాహన) పథకం 2025 లను వివరించారు. ఉచిత న్యాయ సహాయం, విద్యాహక్కు, 1098 హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, న్యాయ సహాయం కోసం హెల్ప్‌లైన్ - 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలు అంశాలను వివరించారు. అనంతరం బాల్య వివాహ నిరోధక చట్టం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో శిక్షణ పొందుతూన్న జ్యుడీషియల్ ఆఫీసర్లు కే. హేమ,ఎస్. లక్ష్మి, జి.అపర్ణ,పి. హేమ, కర్నూలు ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ కొండయ్య, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డీ సి పి ఓ శారద, కర్నూల్ సిడిపిఓ అనురాధ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుభేద బేగం, లీగల్ సర్వీసెస్ యూనిట్ నెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, కల్లూరు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జుబేదాబి, బచ్పన్ బచావో ఆందోళన్ ఎన్జీవో అధ్యక్షురాలు మౌనిక, ఆశ వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు, బుడగ జంగాల ప్రజలు, సచివాలయం పోలీసులు, మెప్మా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం





మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ప్రజలకు అగాహన కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో శనివారం పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి పరజలకు అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకూడదని సూచించారు. అదేవిధంగా డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని హెచ్చరించారు.

## మహిళల హక్కుల సంరక్షణే లక్ష్యం



మనగళం, కర్నూలు సిటీ : మహిళా హక్కుల సంరక్షణే తమ లక్ష్యమని మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి పేర్కొన్నారు. ఐక్యవేదిక మంత్రాలయం మండల అధ్యక్షురాలు కమ్మరి లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా పట్నం రాజేశ్వరితోపాటు రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా శ్రమించి మహిళా ఐక్య వేదికను మరింత బలోపేతం చేయాలని కార్యవర్గ సభ్యులను కోరారు. మంత్రాలయం మండలంలో మహిళా ఐక్య వేదిక గ్రామ కమిటీ నిర్మాణాలు చేపట్టాలని సభ్యులకు సూచించారు. మహిళలు ఆత్మగౌరవం, హక్కులకై నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉందన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, హత్యలకు, దాడులకు, వ్యతిరేకంగా మహిళలంతా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకురాళ్లు సింధూజ, కళావతి, రేవతి, ముత్తమ్మ, గోశాల లక్ష్మీ, ఆకుల లక్ష్మీ, హనుమంతమ్మ, మహాదేవి, నాగమ్మ, బి.లక్ష్మీ, సావిత్రి, ఉప్పర అనూష, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిట్రాయిన్ సరికొత్త కారు ప్రారంభ ధర రూ.8.29 లక్షలు

మన గళం : చెన్నై, : సిట్రాయిన్ మరో మాడల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. 'న్యూ ఎయిర్‌క్రాస్ ఎక్స్' పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ ప్రారంభ ధర రూ.8.29 లక్షలుగా నిర్ణయించింది. ప్లస్ మాడల్ రూ.9.77 లక్షల నుంచి రూ.11.37 లక్షల లోపు లభించనుండగా, మ్యాక్స్ మాడల్ రూ.12.34 లక్షల నుంచి రూ.13.49 లక్షల లోపు లభించనున్నది. స్మార్ట్, ప్రీమియం లుక్‌తో తీర్చిదిద్దిన ఈ మాడల్ లెదర్ సీట్లు, 10.25 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 7 ఇంచుల డిజిటల్ క్లస్టర్, భద్రత ప్రమాణాలు మెరుగుపర్చుడంలో భాగం గా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, రియర్ పార్కింగ్ సెన్సార్‌తోపాటు మరో 40 భద్రత ఫీచర్లు, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్స్, ఫాగ్ ల్యాంప్స్ వంటి ఫీచర్స్‌తో తయారు చేసినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. కంపెనీకి దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద, కంపెనీ వెబ్‌సైట్ ద్వారా ఈ మాడల్‌ను బుకింగ్ చేసుకోవచ్చునని సూచించింది.

# నాన్న ఆశయాలను సాధిస్తా.. చల్లా

**– పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటా.**

మన గళం అవుకు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు తొలిసారిగా పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించడం తనకు ఎంతో సంతోశాన్ని ఇచ్చిందని నంద్యాల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని చల్లా ఫామ్ హౌస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పదవి అలంకారప్రాయంగా కాకుండా బాధ్యతగా వ్యవహరించి , తనమీద నమ్మకంతో ఇంతటి పదవినిచ్చిన వారి నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా నిలబెట్టుకుంటానని అన్నారు. స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి ప్రజలకు ఎన్నో సేవలు చేయాలని ఆశించి అకాల మరణం జరగటంతో ప్రజలకు నాన్న చేయవలసిన సేవలు అన్నింటిని తాను చేసి తండ్రికి తగ్గ తనయుడని అనిపించుకుంటానని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తనపై కేసులు పెట్టి ఇబ్బందుల కు లోను చేసిన వెనకడగు వేయలేదన్నారు. తన కష్టాన్ని అధిష్టానం గుర్తించి పదవిని ఇవ్వడం చాలా సంతోషదగ్గ విషయమని అన్నారు. తనకు ఈ పదవి కోసం కష్టపడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి, రీజనల్ కో ఆర్డినేటర్



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,చల్లా మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీశైలం దేవస్థానానికి సూర్య కన్ స్ట్రక్షన్స్ కంపెనీ మినీ బస్ విరాళం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా వాహనం తాళాలు అందజేత

మనగలం : భక్తుల సౌకర్యార్యం శ్రీశైలం దేవస్థానానికి విజయవాడకు చెందిన సూర్య కన్ స్ట్రక్షన్స్ కంపెనీ రూ.23 లక్షల విలువచేసే 25 సీట్ల సామర్థ్యం గల మినీ బస్ ను విరాళంగా అందజేసింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా వాహనం తాళాలను దేవస్థానం అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సూర్య కన్ స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావుతో పాటు 20 ళ్లసూత్రాల కమిటీ మాజీ ఛైర్మన్ వై.సాయిబాబు, శ్రీశైలం దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ ఆర్.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం



మనగళం, కల్లూరు : సీఎం నారా చంద్రబాబు నాయుడి చిత్ర పటానికి శనివారం కర్నూలు నగర పరిధిలోని కల్లూరు చెన్నమ్మ సర్కిల్ లో 32 33 35 వార్డు ఆటో డ్రైవర్లు పాలాభిషేకం చేశారు. ఆటో డ్రైవర్ సేవలో పథకం కింద 290243 మంది లబ్ధిదారుల ఖాతాలో రూ.435.36 కోట్లు జమ అయిన నేపథ్యంలో సీఎంకు అభినందనలు తెలుపుతూ డ్రైవర్లు ఈ కార్యక్రమం నిర్వహించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తోపాటు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు. డాక్టర్ బైరెడ్డి శబరికి ఈ సందర్భంగా డ్రైవర్లు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు. పి అబ్దుల్లా, మద్దిలేటి, కొంగనపాడు కృష్ణారెడ్డి, చంద్రప్ప, మైనార్టీ నాయకులు షేక్ బాబ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# సున్నిపెంట విస్డం స్కూల్ లో బాల బాలికలకు డ్రాయింగ్ పోటీలు






మనగలం :వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా సున్నిపెంట గ్రామంలోని విస్డం స్కూల్ బాల బాలికలకు డ్రాయింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె.మదన్ కుమార్, బీట్ ఆఫీసర్ సలామల్ల, దర్గయ్య, విస్డం స్కూల్ ప్రిన్సిపాల్, విద్యార్థులు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియను బీజేపీ అపహాస్యం చేస్తోంది

**– నంద్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్**



మనగళం, కల్లూరు : దేశంలో ఎన్నికల ప్రక్రియను బీజేపీ అపహాస్యం చేస్తోందని ఏఐసీసీ సభ్యులు కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు జ లక్ష్మీ నరసింహ యాదవ్ ఆరోపించారు. 19వ వార్డులో ఇంటింటికి తిరిగి ఓట్లను ఏ విధంగా బీజేపీ ప్రభుత్వం దొంగిలించదనే విషయాన్ని వివరిస్తూ కాంగ్రెస్ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ఓటు హక్కును కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ అక్రమంగా కాల రాస్తోందని మండిపడ్డారు. ఈ విషయాన్ని పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ సాక్షాధారాలతో బయటపెట్టారని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి 16 వార్డు ఇన్చార్జి మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రజాక్ వలి, మైనార్టీ జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ఓర్వకల్లు మండల అధ్యక్షులు విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాయుడు, ఓబీసీ సెల్ లో స్టేట్ జనరల్ సెక్రెటరీ బోయ రమణ తదితరులు పాల్గొన్నారు

# కష్టపడిన వారిని జగనన్న గుర్తిస్తాడు





మనగళం, కోడుమూరు : వైసీపీ కోసం కష్టపడే వారిని మాజీ సీఎం జగన్ గుర్తిస్తారని కోడుమూరు సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా కోట్ల హర్షవర్ధన్, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా మణిగాంధీ నియమించినందుకు జగనన్నకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇదేవిధంగా రాబోయే రోజుల్లో స్థానిక ఎలక్షన్లు ప్రతిష్టాత్మక తీసుకొని కోడుమూరు నియోజకవర్గంలో వైసీపీ జెండాను రెపరెపలాడిస్తామన్నారు. కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ ముందుగా మాజీ కూడా చైర్మన్ హర్షవర్ధన్ బొకే ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి నాకు కారుకులైన కోఆర్డినేటర్ సజ్జల, జిల్లా అధ్యక్షుడు ఎస్ వీ మోహన్ రెడ్డి, మాజీ కూడా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా వైసీపీని అందరి సహకారంతో మరొకసారి కోడుమూరులో జెండా ఎగరేస్తామని మా పైన నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మౌలాలి, చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ఆబెల్, మాజీ మార్కెట్ డైరెక్టర్ శేఖర్, నాయకులు అలీ, నాగరాజ్, శీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్కీమ్ గడువు డిసెంబర్ 31 వరకు పొడిగింపు...

మన గళం : కేంద్ర ప్రభుత్వం టెక్స్‌టైల్స్ రంగంలో ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ కోసం దరఖాస్తుల స్వీకరణ గడువును డిసెంబర్ 31, 2025 వరకూ పొడిగించింది. ఈ నిర్ణయం శుక్రవారం టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ఈ స్కీమ్ కు టెక్స్‌టైల్స్ పరిశ్రమ నుంచి అనూహ్యమైన స్పందన వచ్చిన నేపథ్యంలో ఈ పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ స్కీమ్ కోసం అప్లై చేసుకునేందుకు అధికారిక ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా డిసెంబర్ 31, 2025 వరకూ అవకాశం ఉంటుంది. దేశీయ మాన్యుఫ్యాక్చరింగ్‌ను ప్రోత్సహించడమే కాకుండా, గ్లోబల్ మార్కెట్లలో పోటీతత్వాన్ని పెంపొందించాలన్నది దీని ప్రధాన ఉద్దేశం. ఈ నిర్ణయం ద్వారా ఎక్కువ మంది పెట్టుబడిదారులు ఈ స్కీమ్ లో పాల్గొనే అవకాశం



కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. పరిశ్రమ నుంచి వస్తున్న ఆసక్తిని ప్రోత్సహించడానికి, పెట్టుబడిదారులకు మరో అవకాశం ఇవ్వడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. స్కీమ్ టెక్స్‌టైల్ రంగంలో మాన్ మేడ్ ఫైబర్ దుస్తులు, ఫ్యాబ్రిక్స్, టెక్స్‌టైల్స్ వంటి విభాగాల్లో పెద్దఎత్తున ఉత్పత్తిని ప్రోత్సహించడానికి రూపొందించబడింది. ఆగస్టు 2025లో ఆహ్వానించిన దరఖాస్తుల్లో భాగంగా ఈ విభాగాల నుంచి అనేక దరఖాస్తులు వచ్చాయి. ఈ స్కీమ్ ద్వారా భారతదేశ టెక్స్‌టైల్ రంగంలో పోటీతత్వాన్ని పెంచడం, పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

యుద్ధాల చీకటిలో మానవత

'ఇక యుద్ధం వద్దు, ఇంకెప్పుడూ యుద్ధం వద్దు' అని 1965లోనే పోప్ ఆరవ పాల్ ఘోషించారు. శాంతిని కోరుకునేవారు ఆయనను అభిమానించకుండా ఎలా ఉంటారు? యుద్ధాలు ఏ సమస్యనూ పరిష్కరించవు. శత్రుత్వాన్ని, విద్వేషాన్ని మాత్రమే పెంపొందిస్తాయి. 1945లో 51 దేశాలు సమున్నత ఆశయాలతో ఐక్యరాజ్యసమితిని సృష్టించాయి. అన్ని దేశాలూ శాంతి సామరస్యాలతో శాంతియుత సహజీవనం చేస్తూ సంపద్వంతం చేస్తూ తమ ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తాయని ఆశించాయి. చరిత్ర చెప్పిందేమిటి? ఐక్యరాజ్యసమితి విఫలమయిందనే కాదూ? ఆ ప్రపంచ సంస్థ చూస్తుండగానే గత ఎనిమిది దశాబ్దాలలో అనేక యుద్ధాలు జరిగాయి. ప్రస్తుతం రెండు యుద్ధాలు ప్రపంచాన్ని కుదిపివేస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం ఫిబ్రవరి 24, 2022న ఆరంభమయింది. ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడంతో ప్రజ్వరిల్లిన ఈ యుద్ధాగ్నులు ఇప్పటికీ ఆరలేదు. ఎప్పటికి ఆరిపోతాయో తెలియదు. సోవియట్ యూనియన్ ఆఫ్ సోషలిస్ట్ రిపబ్లిక్స్ ఉనికిలో ఉన్నప్పుడు ఉక్రెయిన్ అందులో భాగంగా ఉండేది. చాలా మంది రష్యన్లు, రష్యన్ భాష మాట్లాడేవారు ఉక్రెయిన్‌గా పిలవబడే ప్రాంతంలో నివశిస్తుండేవారు. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పుడు ఉక్రెయిన్ ఒక సార్వభౌమిక గణతంత్ర రాజ్యంగా ప్రభవించింది. 2014%-%22 సంవత్సరాల మధ్య ఉక్రెయిన్ ప్రాంతాలు అయిన క్రిమియా, డొనెట్స్క్, లుహాన్స్కిలను రష్యా ఆక్రమించుకుని బలవంతంగా తనలో కలిపివేసుకున్నది. తనను వ్యతిరేకించే సైనిక కూటమి 'నాటో' సభ్యత్వానికై ఉక్రెయిన్ దరఖాస్తు చేసుకుందని, ఉక్రెయిన్‌ను ఉపయోగించుకుని నాటో దేశాలు తనను చుట్టుముట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని, తత్కారణంగా తన జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడినందునే ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవడం అనివార్యమయిందని రష్యా సమర్థించుకున్నది. ఉక్రెయిన్ ఒక సార్వభౌమిక దేశం. ఆ దేశం నాటోలో చేరినా, చేరకపోయినా స్వతంత్ర దేశంగా మనుగడ సాగించేందుకు ఆ దేశానికి సంపూర్ణ హక్కు ఉన్నది. ప్రపంచ దేశాలు ఆ హక్కును గౌరవించాలి. ఉక్రెయిన్ స్వతంత్ర రాజ్యంగా సంపూర్ణ రక్షణతో మనగలిగేందుకు ప్రపంచం హామీ పడాలి. మూడేళ్ల క్రితం ప్రారంభమైన యుద్ధం ఉక్రెయిన్ మనుగడకు తీవ్ర హానికరంగా పరిణమించింది. సెప్టెంబర్ 10, 2025 నాటికి రష్యా దాడుల్లో ఉక్రెయిన్‌లో 14,116 మంది పౌరులు మరణించారని, 36,481 మంది క్షతగాత్రులు అయ్యారని ఆ దేశంలో ఉన్న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం ప్రతినిధులు సమగ్ర సాక్ష్యాధారాలతో నమోదు చేశారు. 56 లక్షల మంది ఉక్రెయిన్ పౌరులు ఇతర దేశాలకు పరారవ్వగా మరో 37 లక్షల మంది పౌరులు దేశంలోనే నిరాశ్రయులు అయ్యారు. ఈ యుద్ధంలో ఉభయ పక్షాలలోను (రష్యా తరపున పోరాడుతున్న కొరియా సైనికులతో సహా) మొత్తం పది లక్షల మందికి పైగా సైనికులు మరణించారు. ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాలు వందల కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు, సైనిక సామగ్రిని సరఫరా చేస్తున్నాయి (ఈ యుద్ధంలో నేరుగా పాల్గొనేందుకు అవి వెనుకాడుతున్నాయి). అయినప్పటికీ ఉక్రెయిన్ యుద్ధంలో ఓడిపోతోంది. అన్ని విధాల భారీనష్టాలు చవిచూస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఒత్తిడి చేసి ఈ యుద్ధాన్ని నిలిపివేయగల దక్షత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఉన్నది. అయితే ట్రంప్ అందుకు సుముఖంగా లేడు. ఆత్మరక్షణకై ఉక్రెయిన్ యుద్ధం చేస్తోంది. నైతికత, న్యాయబద్ధత ఉక్రెయిన్ పక్షానే ఉన్నాయి. అయినా నిస్సహాయంగా నలిగిపోతోంది. అమెరికా ఊగిసలాట ధోరణి, ఐక్యరాజ్యసమితి అసమర్థతకు ఉక్రెయిన్ బలవుతోంది. ఉక్రెయిన్ యుద్ధం పనికిమాలిన, అనైతిక యుద్ధమని ఒక బలమైన దేశం, పొరుగున ఉన్న ఒక బలహీన రాజ్యంపై చేస్తున్న దురాగతం మినహా మరేమీ కాదని చరిత్ర తప్పక నమోదు చేస్తుంది. ప్రపంచాన్ని అమితంగా కలవరపరుస్తోన్న మరో యుద్ధాన్ని హమాస్ ప్రారంభించింది. పాలస్తీనాలో భాగమైన గాజా ప్రాంతాన్ని పరిపాలిస్తున్న మిలిటెంట్ గ్రూపే హమాస్. ఈ పశ్చిమాసియా ప్రాంతం ఇప్పటికే అనేక యుద్ధాలతో అతలాకుతలమైపోయింది. అక్టోబర్ 7, 2023న హమాస్ ఎలాంటి కవ్వింపు లేకుండా ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. ఇది సమర్థించరాని చర్య. హమాస్ దాడిలో 1200 మంది ఇజ్రాయెలీ పౌరులు మరణించారు. మరో 251 మంది ఇప్పటికీ హమాస్ వద్ద బందీలుగా ఉన్నారు. హమాస్ దాడిపై ఇజ్రాయెల్ భీకరంగా ప్రతిస్పందించింది. ఎడతెగని, బహుముఖీనమైన దాడులు ప్రారంభించింది. గాజా నుంచి పాలస్తీనియన్లు అందరినీ గెంటివేయడమే ఇజ్రాయెల్ లక్ష్యంగా ఉన్నది. పాలస్తీనియన్లు లేని గాజాను పూర్తిగా ఇజ్రాయెల్‌లో కలుపుకోవడమే లక్ష్యంగా ఉన్నది. ఇజ్రాయెల్ ఇప్పటికే మరో పాలస్తీనియన్ ప్రాంతమైన వెస్ట్ బ్యాంక్‌ను చాలావరకు ఆక్రమించుకుని అక్కడి జనజీవనాన్ని నియంత్రిస్తోంది. పశ్చిమాసియాలో సుస్థిర శాంతికి ఒక పరిష్కారంగా ఉన్న రెండు దేశాల సిద్ధాంతాన్ని ఇజ్రాయెల్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో 67,000 మంది మరణించారు. వారిలో అత్యధికులు మహిళలు, బాలలే. పాఠశాలలు, ఆసుపత్రులు మొదలైన మౌలిక సదుపాయాలు అన్నీ ధ్వంసమైపోయాయి. ఆహారం, మంచినీరు, ఔషధాలు అందుబాటులో లేక పాలస్తీనియన్లు చనిపోతున్నారు. హమాస్ దాడికి ప్రతీకారంగానే తాము దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ సమర్థించుకొంటోంది. అయితే ఇది సమర్థించలేని విషయం. ఇజ్రాయెల్ దాడులు మహాభీకరంగా ఉన్నాయి. ఎడతెగకుండా సాగుతున్నాయి. పైగా ఈ దాడుల లక్ష్యం న్యాయవిరుద్ధమైనది.. ఎంతమాత్రం ఆమోదయోగ్యమైనది కాదు. మాతృభూమిని కలిగి ఉండేందుకు పాలస్తీనియన్లకు హక్కు ఉన్నది. గాజాలో శాంతికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 20 అంశాల 'శాంతి ప్రణాళిక' నొకదాన్ని ప్రతిపాదించారు. ఇజ్రాయెల్ డిమాండ్లను చాలావరకు ఆమోదిస్తున్నట్టు ఈ శాంతి ప్రణాళిక కనిపిస్తున్నది. నేనీ వ్యాసం రాస్తున్న సమయానికి హమాస్ ఆ శాంతి ప్రణాళికను ఆమోదిస్తున్నదీ లేనిదీ తెలియరాలేదు. అన్నీ కోల్పోయి ఆకలి దప్పులతో అలమటిస్తున్న పాలస్తీనియన్లకు శాంతిని సమకూర్చాలంటే ట్రంప్ శాంతి ప్రణాళికను ఆమోదించడం మినహా హమాస్‌కు గత్యంతరం లేదు. అయితే ట్రంప్ శాంతి ప్రణాళికను ఆమోదించడమంటే పాలస్తీనియన్ల భవిష్యత్తును బాహ్యశక్తులకు స్వాధీనం చేయడమే అవుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

## డోన్ పట్టణంలో "ఆటో డ్రైవర్ సేవలో" పథకాన్ని ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి డోన్ నియోజకవర్గంలో 1,363 ఆటో డ్రైవర్లకు రూ.2.04 కోట్లు జమ






మన గళండోన్ పట్టణంలో ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్ సేవలో" పథకాన్ని ఈ రోజు ఘనంగా ప్రారంభించారు. డోన్ పట్టణంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహం దగ్గర నుండి షాదిఖానా వరకు ఆటో ర్యాలీ నిర్వహించబడగా, శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్వయంగా ఆటో నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం షాదిఖానా వద్ద నిర్వహించిన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు ముఖ్య అతిథిగా పాల్గొని ,ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.15,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నట్లు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక బలం చేకూరుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలతో పంచుకున్న ప్రతి హామీని నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ముఖ్యంగా కష్టపడే ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని అన్నారు.ఆటో డ్రైవర్లు రాత్రింబవళ్లు శ్రమించి సమాజానికి సేవలందిస్తున్నారు. వారి కుటుంబ భవిష్యత్తు భద్రత కోసం ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుంది అని వివరించారు. డోన్ నియోజకవర్గంలో 1,363 మంది అర్హులైన ఆటో డ్రైవర్ల ఖాతాల్లో మొత్తం రూ.2,04,45,000 జమ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే ప్రతి అర్హుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆటో యూనియన్ల ప్రతినిధులు, పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేసి, ప్రభుత్వం పట్ల మరియు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక బకాయిలు చెల్లించండి 12వ పిఆర్సి ప్రకటించండి బోధనేతర పనులు రద్దు చేయండి



మన గళం కోడుమూరు: పెండింగ్లో ఉన్న ఆర్థిక డిమాండ్ల సాధన కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు అక్టోబర్ 7 వ తేదీన విజయవాడ నందు ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరగబోయే నిరసన కార్యక్రమం విజయవంతం చేయడం కోసం నేడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుమూరు నందు యుటిఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు ఈ సమావేశం ఉద్దేశించి %ఖుఫ్% జిల్లా ప్రధాన కార్యదర్శి బి నవీన్ పాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం దాటినప్పటికీ ఉద్యోగుల ఆర్థిక డిమాండ్లపై ఎటువంటి సానుకూల స్పందన లేకపోవడం చాలా దారుణమని అన్నారు దీనితో పాటు ఉపాధ్యాయ వర్గం పైన బోధనేతర కార్యక్రమాల ద్వారా అనవసరమైన పని భారాన్ని మోపుతూ బోధనకు దూరం చేయడాన్ని ఫ్యాప్టో తీవ్రంగా ఖండిస్తుంది. పెండింగ్లో ఉన్న డి ఏ ల సాధన కోసం, తక్షణమే 30% %×=% ప్రకటించాలని, పిఆర్సి కమిషన్ నియమించాలనే, డిమాండ్లతో పాటు ఉపాధ్యాయులపై పని భారాన్ని తగ్గించాలని కోరుతూ ఈనెల ఏడవ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్ నందు ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షఫీ, కృష్ణవేణి, సరస్వతి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## సున్నిపెంట అటవీ శాఖ వన్యప్రాణుల వారోత్సవాలు






మనగలం : సున్నిపెంట అటవీ శాఖ వన్యప్రాణుల వారోత్సవాలు అక్టోబర్ 2 నుండి 8 వరకు జరుగుతాయని శ్రీశైలం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పరమేశులు తెలిపారు. అక్టోబర్ 2 అటవీ శాఖ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పరమేశులు ఆధ్వర్యంలో. శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలోని వైజాగ్ క్యాంప్ నందు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కే. మదన్ కుమార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మదన్ కుమార్ మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత అలాగునే వన్యప్రాణులను మరియు చెట్లను పెంచడం గురించి మరియు ప్లాస్టిక్ నిషేధం గురించి స్థానిక ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కే. మదన్ కుమార్ శ్రీశైలం బీట్ ఆఫీసర్ సలమల్ల, సున్నిపెంట బీట్ ఆఫీసర్ దర్గయ్య, ఫారెస్ట్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

# గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు పోరాడుదాం

- కర్నూలుకు తాగునీరు, రైతులకు సాగునీటి ఆవశ్యకత గుర్తించాలి - గుండ్రేవుల ప్రాజెక్టు జిల్లాకు గుండెకాయ వంటిది
- నవంబర్‌లో ప్రాజెక్టు సాధనకు కర్నూలులో దీక్ష - రైతులు, యువత, విద్యార్థులకు కేపియస్ అధినేత ఎం.శ్రీహర్ష పిలుపు







మన గళం కోడుమూరు: సి.బెళగల్ మండల పరిధిలోని తుంగభద్ర నదిపై గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేలా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి పోరాడుతామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష పిలుపునిచ్చారు శనివారం ఆయన సి.బెళగల్ మండల కేంద్రంతో పాటు సంగాల గ్రామ రైతులతో గుండ్రేవుల ప్రాజెక్టు ఆవశ్యకతపై చర్చించారు. అనంతరం తుంగభద్ర నది వద్ద గుండ్రేవుల ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా కోడుమూరులోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో ప్రజా సంఘాల నాయకులతో సమావేశమై, ప్రాజెక్టు ప్రయోజనాలను వివరించారు ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో మన ప్రాంతం ఉందని, ఎందరో హేమాహేమీలు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించినా ప్రయోజనం శూన్యమైందని అన్నారు. దశాబ్దాల తరబడి కొనసాగుతున్న వెనుకబాటుతనానికి ఇప్పటికైనా పాలకులు, ప్రజలు ఒక్కటై మన ప్రాంతం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. వచ్చే నెలలో కర్నూలు నగరంలో ప్రజలు, రైతులు, యువత, విద్యార్థులతో కలిసి గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా కర్నూలు నగరానికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడమే కాకుండా, జిల్లా రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుందని పేర్కొన్నారు గుండ్రేవుల ప్రాజెక్టు జిల్లాకు గుండెకాయ వంటిదని, జిల్లా పాలకులు, రైతులు, యువత, విద్యార్థులు అందరూ గుర్తించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కేపియస్ సభ్యులు హరినాథ్ గౌడ్, సి.హెచ్. శ్రీనివాసులు, సురేష్, సోమశేఖర్, వెంకట్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో క్యాప్రీ గ్లోబల్ రీజినల్ ఆఫీస్

మన గళం : హైదరాబాద్, : దేశీయ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ క్యాప్రీ గ్లోబల్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తెలంగాణలో తన విస్తరణ కార్యకలాపాలను వేగవంతం చేసింది. తన తొలి రీజినల్ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా కంపెనీ బిజినెస్ హెడ్ మునీష్ జైన్ మాట్లాడుతూ..దక్షిణాదికి తమ వ్యాపారాన్ని విస్తరించాలనే ఉద్దేశంతో ఇక్కడ రీజినల్ ఆఫీస్‌ను తెరిచినట్టు, అలాగే కరీంనగర్, వరంగల్‌లో శాఖలను కూడా ప్రారంభించినట్టు చెప్పారు. భవిష్యత్తులో మరో ఐదు శాఖలను తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించాలనుకుంటున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 28 లక్షల నూతన గృహాలకు డిమాండ్ ఉంటుందని అంచనావేసిన సంస్థ.. అందుకు తగ్గట్టుగానే తమ వ్యాపార విస్తరణ ప్రణాళికను వేగవంతం చేసినట్టు చెప్పారు. 2,100 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ రీజినల్ సెంటర్‌తో తెలంగాణ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందించడానికి వీలు పడనున్నదన్నారు

# ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి





**- 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్ల 90 వేల రూపాయలు నగదు జమ - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల కలెక్టరేట్ : స్వశక్తితో జీవనం సాగించే ఆటో డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని కాపాడుకుంటూ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాలులో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఉప రవాణా అధికారి శివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు పాల్గొన్న సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకం కింద ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు, నంద్యాల జిల్లాలో 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్లు 90 వేల రూపాయల నగదు నేరుగా ఖాతాల్లో జమ చేయబడ్డాయని తెలిపారు. అర్హులైన వారు జాబితాలో లేకపోతే వారిని చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆధార్ లేదా బ్యాంక్ ఖాతా అనుసంధాన సమస్యల కారణంగా కొందరు అనర్హులుగా తేలిన అవకాశం ఉందని, వార్డు, గ్రామ సచివాలయాల్లో ఫిర్యాదులు స్వీకరించి సరి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గాల వారీగా నంద్యాల - 2,217 మంది, ఆళ్లగడ్డ - 1,294, బనగానపల్లె - 1,170, శ్రీశైలం - 1,654, పాణ్యం - 611, నందికొట్కూరు - 1,697, డోన్ - 1,363. మొత్తం 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్ల 90 వేల రూపాయలు జమ అయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆటో డ్రైవర్లకు సరైన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా స్కూల్ విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. 40 సంవత్సరాలు దాటిన డ్రైవర్లు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, కార్మిక శాఖ లేదా ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో తక్కువ ప్రీమియం గల బీమా పొందాలని సూచించారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహక మొత్తాన్ని ఆటో రిపేర్లు, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్లకు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పేదల అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద నంద్యాల జిల్లాలో 2.16 లక్షల మంది లబ్ధిదారులకు రూ.92 కోట్లు అందజేయడం జరుగుతోందన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, "తల్లికి వందనం" పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15,000 చొప్పున అందజేయడం జరుగుతోందన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా డీఎస్సీ ద్వారా ఉమ్మడి జిల్లాలో 2,499 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని వివరించారు. రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని, పీఎం కిసాన్ పథకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.20,000 పెట్టుబడి సాయం అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు రాకపోకల్లో అనేక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని, జిల్లాలో 60 శాతం మహిళా ప్రయాణికులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. అనంతరం విజయవాడలోని సింగ్‌నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం లైవ్ ప్రసారాన్ని వీక్షించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ స్వయంగా ఆటోలో టౌన్ హాల్ వరకు ప్రయాణించి ఆటో డ్రైవర్లతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో డీఎల్డీవో శివారెడ్డి, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు

**- నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి**



మనగళం, నంద్యాల కలెక్టరేట్ : సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇప్పుడు డ్రైవర్ల సంక్షేమం కోసం "ఆటో డ్రైవర్ సేవలో" అనే కొత్త పథకానికి శ్రీకారం చుట్టిందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి గారు తెలిపారు. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందన్నారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.15,000 చొప్పున ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించనుందని వివరించారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో ప్రారంభించగా జిల్లా కేంద్రం నంద్యాలలో జిల్లా అధికారులు, నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నంద్యాల జిల్లా పరిధిలో మొత్తం 10,600 మంది డ్రైవర్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు. ఇందులో నంద్యాల పట్టణానికి చెందిన 2,217 మంది డ్రైవర్లు అర్హులుగా గుర్తించబడ్డారని తెలిపారు. గత ప్రభుత్వం డ్రైవర్లకు కేవలం రూ.10,000 మాత్రమే ఇచ్చిందని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం 50 శాతం పెంచి రూ.15,000 ఇస్తోందని చెప్పారు. అంతేకాకుండా గతంలో 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించగా, ఇప్పుడు దాదాపు 30 వేల మంది అదనంగా లబ్ధిదారులుగా చేర్చబడ్డారని తెలిపారు. దీంతో రూ.175 కోట్లు అదనపు లబ్ధి డ్రైవర్లకు అందనున్నదని పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

**- టిడిపి నాయకురాలు కత్తి శ్రావణి రెడ్డి**



మనగళం, నంద్యాల ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని టిడిపి నాయకురాలు కత్తి శ్రావణి రెడ్డి అన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు అండగా నిలిచే కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో సూపర్ హిట్ అయ్యాయని,పింఛన్ మొత్తాన్ని కేవలం ఐదు నిమిషాల్లోనే వెయ్యి రూపాయలు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్లకు రూ.436 కోట్ల లబ్ధి చేకూరుతుంది అన్నారు నంద్యాల జిల్లాలో 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్లు 90 వేల రూపాయల నగదు నేరుగా ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లకు కేవలం రూ.10 వేలు మాత్రమే ఇచ్చారని,కానీ మన ప్రజా కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందజేస్తూ 50 శాతం అధిక సాయం అందిస్తోందని తెలిపారు రోడ్ల మరమ్మతులకు రూ.1000 కోట్లు కేటాయించి,గ్రీన్ ట్యాక్స్ ను రూ.20 వేల నుండి రూ.3 వేలకే తగ్గించి వాహనదారులకు భారీ ఉపశమనం కలిగిందని తెలిపారు.

# టపాసు విక్రయశాలలకు అనుమతులు తప్పనిసరి

మనగళం, నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల జిల్లాలో తాత్కాలిక టపాసు విక్రయశాలల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి అని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తెలిపారు. ఈ సంవత్సరం సింగిల్ విండో సిస్టమ్ ద్వారా అనుమతులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. శనివారం లెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో తాత్కాలిక టపాసు విక్రయశాలల ఏర్పాటుపై సంబంధిత శాఖాధికారులు, వ్యాపారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం నుంచి ఫైర్, పోలీస్, రెవెన్యూ శాఖల అనుమతులను ఒకే చోట ు సింగిల్ విండో వ్యవస్థ ద్వారా మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీంతో వ్యాపారులకు సౌకర్యం కలుగుతుందన్నారు. తాత్కాలిక లైసెన్స్ కావాల్సిన వ్యాపారులు దరఖాస్తులను ఈ నెల 15వ తేదీలోపు సంబంధిత రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలకు సమర్పించుకోవాలని సూచించారు. దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 18వ తేదీలోగా అనుమతులు జారీ చేయనున్నట్లు జేసీ తెలిపారు. విక్రయశాలలు ఏర్పాటు చేసే సమయంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనధికార ప్రదేశాల్లో విక్రయాలు చేయకూడదని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, డోన్ ఆర్డీవో నరసింహులు తదితర అధికారులు పాల్గొన్నారు.




**- జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్**

# ఈ రైతులకు పీఎం కిసాన్ డబ్బులు రాకపోవచ్చు..



మన గళం : భారతదేశంలోని రైతులు ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 21వ విడత రూ. 2000 కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొంతమంది రైతులు ఇప్పటికే తమ చెల్లింపులను అందుకున్నప్పటికీ, చాలా మంది ఇప్పటికీ తమ బ్యాంకు ఖాతాలకు డబ్బు జమ అవుతుందని ఎదురు చూస్తున్నారు. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో పంటలకు తీవ్ర నష్టం కలిగించిన ఇటీవలి వరదల కారణంగా ప్రభుత్వం ఇప్పటికే ఈ ప్రాంతాల్లోని సుమారు 27 లక్షల మంది రైతులకు వాయిదాను బదిలీ చేసింది. రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఈ విడత డబ్బులను ముందుగానే వేసింది. ఇది కూడా చదవండి: ఒక శిశువు అంతర్జాతీయ విమానంలో జన్మిస్తే ఏ దేశ పౌరసత్వం లభిస్తుంది?

21వ విడత ఎప్పుడు?

ప్రభుత్వం ఇంకా అధికారిక తేదీని ఇవ్వనప్పటికీ, 21వ విడత దీపావళికి ముందే జమ కావచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. చెల్లింపులు 2025 అక్టోబర్ చివరి వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అవసరమైన అన్ని ఫార్మాలిటీలను పూర్తి చేసిన రైతులకు త్వరలో చెల్లింపు అందే అవకాశం ఉంది. కానీ అందని వారికి ఆలస్యం కావచ్చు. ఒక శిశువు అంతర్జాతీయ విమానంలో జన్మిస్తే ఏ దేశ పౌరసత్వం లభిస్తుంది

వీరికి ఈ వాయిదా డబ్బులు అందవు:

కొంతమంది రైతులు వంటి ముఖ్యమైన విధానాలను పూర్తి చేయకపోతే లేదా వారి ఆధార్‌ను వారి బ్యాంక్ ఖాతాతో లింక్ చేయకపోతే రూ. 2000 అందుకోకపోవచ్చు. ఇతర సాధారణ సమస్యలలో తప్పు కోడ్‌లు, మూసివేసిన బ్యాంక్ ఖాతాలు లేదా రిజిస్ట్రేషన్‌లో తప్పు వ్యక్తిగత వివరాలు ఉన్నాయి. అలాంటి సందర్భాలలో వాయిదా ప్రాసెస్ చేయరు. రైతులు తమ ఆధార్ నంబర్, ఓటీపీని ఉపయోగించి అధికారిక కిసాన్ వెబ్‌సైట్ ని పూర్తి చేయవచ్చు. ప్రత్యామ్నాయంగా వారు బయోమెట్రిక్ ధృవీకరణ కోసం సమీపంలోని కేంద్రాలు లేదా బ్యాంకులను సందర్శించవచ్చు. వారు చెల్లింపును స్వీకరిస్తారో లేదో తెలుసుకోవడానికి రైతులు తమ లబ్ధిదారుల స్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేయవచ్చు. పీఎం కిసాన్ లబ్ధిదారుల జాబితాలో వారి పేరు కనిపిస్తే వారు రూ.2000 వాయిదాకు అర్హులు.

# ప్రపంచ అనిశ్చితి సంకేతాలపై ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా

మన గళం : న్యూఢిల్లీ, : ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయని ఇకపై బహుశా బంగారం ధరల్ని చూస్తే అర్థం కావచ్చని శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు. కౌటిల్య ఎకనామిక్ కాంక్లేవ్ 2025లో పాల్గొన్న మల్హోత్రా మాట్లాడుతూ.. ఇంతకుముందు ముడి చమురు ధరలు ప్రపంచ అనిశ్చితికి సంకేతాలుగా ఉండేవని, ఇప్పుడు కొత్త ప్రామాణికంగా గోల్డ్ రేట్లు వచ్చాయన్నారు. కాగా, ప్రస్తుతం పసిడి ధరలు ఆల్‌టైమ్ హై స్థాయిలో కదలాడుతున్న విషయం తెలిసిందే. ఇటీవలి కాలంలో పుత్తడి విలువ క్రమేణా పెరుగుతూపోతున్నది. దేశీయ మార్కెట్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) తులం ఏకంగా రూ.1.20 లక్షలను దాటిపోయింది. ఈ నేపథ్యంలో మల్హోత్రా వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. నిజానికి నేడు దాదాపు ప్రతీ దేశం ఆర్థికంగా ఒత్తిడిని ఎదుర్కొంటున్నదని సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ ఒకింత ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం.

వాణిజ్య విధానాలపై..

ప్రస్తుత వాణిజ్య విధానాలు.. ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థల వృద్ధి అవకాశాలను దెబ్బతీసేలా ఉంటున్నాయని మల్హోత్రా అన్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకూ ఇవి ఇబ్బందికరమేనని హెచ్చరించారు. ప్రధాన దేశాల స్టాక్ మార్కెట్లు దిద్దుబాటుకు గురవుతున్నది గుర్తుచేశారు. బుధవారం ప్రకటించిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాల్లో వరుసగా రెండోసారీ కీలక వడ్డీరేట్లను ఆర్బీఐ యథాతథంగా ఉంచిన సంగతి విదితమే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు, ఆ దేశంతో భారత వాణిజ్య ఒప్పందం అంశాలు వాటి ప్రభావం ఆధారంగా రాబోయే రోజుల్లో రిజర్వ్ బ్యాంక్ ద్రవ్యవిధానం ఉంటుందని మల్హోత్రా నాడు విలేకరుల సమావేశంలో చెప్పారు. అయితే ద్రవ్యోల్బణం తగ్గితే వడ్డీరేట్ల కోతలకు వీలుంటుందనీ స్పష్టం చేశారు.

ఆదివారం
05 - 10 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# బ్లాక్ డ్రెస్‌లో అందాల ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్




మన గళం, సినిమా : అందాల ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.ఈ అమ్మడు తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచుకుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. బుల్లితెరపై సీరియల్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. సీరియల్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకొని,సిల్వర్ స్క్రీన్ పైకి అడుగు పెట్టి తన నటనతో ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. సీతారామం మూవీతో టాలీవుడ్ అభిమానుల ఫేవరెట్ అయిపోయింది ఈ బ్యూటీ. ఈ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని వరసగా సినిమా ఆఫర్స్ అందుకుంది. తర్వాత ఫ్యామిలీ స్టార్, హాయ్ నాన్న పలు సినిమా చేసి తన కంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. హాయ్ నాన్న సినిమాతో మంచి హిట్ అందుకున్న ఈ బ్యూటీ, ఫ్యామిలీ స్టార్ మూవీతో ఫ్లాప్ అందుకుంది. ఇక ఈ మూవీతో ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కోలీవుడ్ చక్కేసింది ఈ చిన్నది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా బ్లాక్ డ్రెస్, తన అంద చందాలతో అందినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# విడుదల తేదీని ప్రకటించిన రష్మిక ‘ది గర్ల్ ఫ్రెండ్’

మన గళం, సినిమా : యానిమల్, పుష్ప 2 ది రూల్, ఛావా సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్‌లు అందుకుంది నేషనల్? క్రష్? రష్మిక మందన్నా. అయితే ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ చేస్తుంది ఈ భామ. రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘ది గర్ల్‌ఫ్రెండ్’ . ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి విడుదల తేదీని ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమాను నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త టీజర్‌ను వదిలింది. ఇందులో రష్మిక బాయ్ ?ఫ్రెండ్‌గా దీక్షిత్ శెట్టి నటించబోతున్నాడు. గీత ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు.






# సాయిపల్లవితో నాగ్ అశ్విన్ చర్చలు.. ఇంతకీ ప్రభాస్ కల్కి 2 కోసమేనా..?

మన గళం, సినిమా : ప్రభాస్ టైటిల్ రోల్ పోషించిన సైన్స్ ఫిక్షన్ జోనర్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఏడీ . మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ తెరకెక్కించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 2024 జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై.. గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.1100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. కాగా సిల్వర్ స్క్రీన్‌పై రికార్డు వర్షం కురిపించిన ఈ మూవీకి సీక్వెల్ కల్కి 2 కూడా రాబోతుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే సీక్వెల్ పార్ట్‌లో దీపికాపదుకొనే ఉండటం లేదంటూ ఇప్పటికే నెట్టింట వార్తలు రౌండప్ చేస్తున్నాయి. తాజాగా దీనికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ ఒకటి తెరపైకి వచ్చింది. అదేంటంటే తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు ఉన్న కోలీవుడ్ భామ సాయిపల్లవి కల్కి 2లో కనిపించబోతుందట. డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్టార్ హీరోయిన్ సాయిపల్లవితో చర్చలు జరిపినట్టు ఓ వార్త ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ముందుగా నాగ్ అశ్విన్ సాయిపల్లవితో ఓ ఫీ మేల్ ఓరియెంటెడ్ సినిమా చేసే ప్లాన్‌లో ఉన్నట్టు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు మాత్రం కల్కి 2లో దీపికా పదుకొనే స్థానంలో సాయిపల్లవిని రీప్లేస్ చేయాలని ఫిక్స్ అయ్యాడట. మరి నాగ్ అశ్విన్–సాయిపల్లవి కాంబోపై రానున్న రోజుల్లో ఏమైనా క్లారిటీ వస్తుందేమో చూడాలనుకుంటున్నారు ప్రభాస్ అభిమానులు. ఇంతకీ మరి నాగ్ అశ్విన్–సాయిపల్లవి కాంబినేషన్‌లో రాబోయేది ఫీ మేల్ ఓరియెంటెడ్ మూవీనా..? కల్కి 2 నా అనేది తెలియాల్సి ఉంది. కల్కి 2898 ఏడీలో బాలీవుడ్ భామ దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషించారు. బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటించాడు.

# ‘ఓజీ’ దర్శకుడితో నాని కొత్త సినిమా షురూ





మన గళం, సినిమా : తాజాగా ‘ఓజీ’ చిత్రంతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్నారు దర్శకుడు సుజీత్. ఆయన దర్శకత్వంలో నాని కథానాయకుడిగా ఓ సినిమా తెరకెక్కనుంది. ఇది నాని హీరోగా నటిస్తున్న 34వ చిత్రం. ఈ కొత్త చిత్రాన్ని ప్రొడ్యూసర్ వెంకట్ బోయనపల్లి (నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్), అలాగే నాని స్వంత నిర్మాణ సంస్థ యూనానిమస్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. దసరా శుభ సందర్భంగా ఈ సినిమా లాంచ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆ వేడుకకు హీరో వెంకటేష్ హాజరై, ఫస్ట్ క్లాప్ కొట్టి బెస్ట్ విషెష్ అందించారు. నాని తండ్రి రాంబాబు ఘంటా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, నాని, నిర్మాత వెంకట్ బోయనపల్లి కలిసి స్క్రిప్ట్‌ను దర్శకుడు సుజీత్‌కి అందించారు. ఫస్ట్ షాట్‌కి దర్శకులు రాహుల్ సంకృత్యాన్, శ్రీకాంత్ ఒదెల, శౌర్యువ్ కలిసి గౌరవ దర్శకత్వం వహించారు. ఈ వేడుకకు దర్శకుడు రామ్ జగదీష్, నిర్మాత సుధాకర్ చెరుకూరితో పాటు పరిశ్రమలోని ప్రముఖులు హాజరయ్యారు. నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రమిది. ప్రపంచ స్థాయి ప్రొడక్షన్, టెక్నికల్ విలువలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం విజువల్ స్పెక్టకిల్‌గా నిలవనుంది. యాక్షన్, ఎమోషన్, నాని సిగేచర్ హ్యూమర్ మేళవింపుతో అన్ని వయసుల ప్రేక్షకులకు నచ్చే యూనివర్సల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది. స్క్రిప్ట్‌లో యాక్షన్, ఎమోషన్, ఎంటర్‌టైన్ మెంట్‌ని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తూ, నానిని ఎప్పుడూ చూడని పాత్రలో చూపించబోతున్నారు దర్శకుడు సుజీత్. ఈ ప్రాజెక్ట్ ప్రతీ ఎలిమెంట్ హయ్యెస్ట్ స్టాండర్డ్స్‌కి చేరుకునేలా తీర్చిదిద్దుతామని నిర్మాత వెంకట్ బోయనపల్లి తెలిపారు.

# విజయ్ దేవరకొండ– రష్మికల సీక్రెట్ ఎంగేజ్మెంట్..

మన గళం, సినిమా : హీరో, హీరోయిన్లు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ప్రేమలో ఉన్నారని ఎప్పటినుంచో ప్రచారం జరుగుతోంది. అయితే వీరెప్పుడూ తమ ప్రేమ బంధం గురించి అధికారికంగా మాట్లాడలేదు. కానీ ఇద్దరి సోషల్ మీడియా పోస్టుల, ఫొటోస్ మాత్రం విజయ్–రష్మికల డేటింగ్ ను చాలా సార్లు కన్ఫార్మ్ చేశాయి. ఫారిన్ టూర్లు, వెకేషన్ లు.. ఇలా ఎక్కడకు వెళ్లినా జంటగానే వెళ్లారు విజయ్ – రష్మిక. అయితే వేర్వేరుగా ఫొటోలు షేర్ చేస్తూ ఇన్ డైరెక్టుగా తమ ప్రేమ విషయాన్ని బయట పెడుతున్నారీ లవ్ బర్డ్స్. ఇక సినీ అభిమానులు కూడా విజయ్–రష్మికలు త్వరలోనే పెళ్లి చేసుకుంటారని అంచనా వేస్తున్నారు. ఇప్పుడు అదే నిజం కానుంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న లు నిశ్చితార్థం చేసుకున్నారు. శుక్రవారం (అక్టోబర్ 03) ఉదయం విజయదేవరకొండ ఇంట్లోనే ఈ ప్రేమ పక్షులు ఉంగరాలు మార్చుకున్నారు. విజయ్ దేవరకొండ–రష్మిక ఎంగేజ్మెంట్ వేడుకకు కేవలం ఇరు కుటుంబసభ్యులు, అతికొద్ది మంది సన్నిహితులు మాత్రమే హాజరైనట్లు సమాచారం. ఇక వచ్చే ఏడాది ఫిబ్రవరిలో విజయ్–రష్మికల పెళ్లి జరగనుందని సమచారం. చాలా మంది సెలబ్రిటీ ల్లాగే వీరు కూడా డెస్టినేషన్ వెడ్డింగ్ కు ప్లాన్ చేసినట్లు సమాచారం. అయితే అత్యంత గోప్యతతో ఈ ఎంగేజ్ మెంట్ వేడుకలను నిర్వహించినట్లు తెలుస్తోంది. అలాగే దీనిపై ఇప్పటివరకు ఇంకా అధికారిక ప్రకటన కూడా రాలేదు. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి గీత గోవిందం సినిమాలో నటించారు. అప్పటి నుంచే వీరి మధ్య మంచి అనుబంధం ఏర్పడింది. దీని తర్వాత డియర్ కామ్రేడ్ సినిమాలోనూ స్క్రీన్ షేర్ చేసుకున్నారీ లవ్ బర్డ్స్. ఈ రెండు సినిమాలతోనే వీరి మధ్య ప్రేమకు మంచి పునాది ఏర్పడిందని సమాచారం. కాగా విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నాలు ఇప్పుడూ పాన్ ఇండియా స్టార్స్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవలే కింగ్ డమ్ సినిమాతో మరో హిట్ ను ఖాతాలో వేసుకున్నాడు విజయ్. మరోవైపు రష్మిక కూడా దక్షిణాది సినిమాలతో పాటు బాలీవుడ్ సినిమాలు కూడా చేస్తోంది.





# ఆటో డ్రైవర్లకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**- జిల్లాలో 13,495 మంది డ్రైవర్ లకు రూ.20.24 కోట్లు జమ - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తూ, జిల్లాలో అర్హులైన 13,495 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ లకు "ఆటో డ్రైవర్ సేవలో" పథకం కింద ఆర్థిక సాయంగా రూ.20.24 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాలలోకి జమ చేసిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. విజయవాడ నుండి "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,90,669 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయంగా రూ.436 కోట్ల రూపాయల ఆర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ లకు ఆటో ఫిట్నెస్ కోసం, ఆటో రిపేర్ ల కోసం, ఇన్సూరెన్స్ కోసం ఏడాదికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్ సేవలో " పథకం ద్వారా కర్నూలు జిల్లాలో 13,495 మంది డ్రైవర్ లకు 20 కోట్ల రూపాయలను వారి ఖాతాలో జమ చేయడం జరుగుతోందని తెలిపారు. సొంత ఆటో ఉండడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, రేషన్ కార్డు తదితర అర్హతలు ఉంటే ఈ పథకం కింద లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో ఆటో రిపేర్ లు చేయించుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ సక్రమంగా పాటించి ప్రయాణికులను భద్రంగా తీసుకొని వెళ్లి డ్రాప్ చేయాలని కలెక్టర్ ఆటో డ్రైవర్ లకు సూచించారు. కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం - అభివృద్ధి లక్ష్యంగా పరిపాలన సాగిస్తోందన్నారు. ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి సూపర్ సిక్స్ పథకాలు వందశాతం అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. తల్లికి వందనం కొరకు ఒకటే రోజు 8 వేల కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 14 వందల కోట్ల రూపాయలతో రోడ్లు రిపేర్ లు చేయించాం అన్నారు. దేశం లో 13 ఇండస్ట్రియల్ హబ్ లు ఏర్పాటు లో భాగంగా మనకు ఓర్వకల్ హబ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఓర్వకల్లు హబ్ కొరకు మూడు వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, దీని వలన జిల్లాతోపాటు రాష్ట్రం గణనీయంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందన్నారు. జైరాజ్ ఇస్పాత్ , డ్రోన్ హబ్, కోకోకోలా, రిలయన్స్ మొదలగు కంపెనీలు అక్కడ పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. ఆగస్టు నెల నుండి " స్త్రీ శక్తి పథకం " లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆటో డ్రైవర్ ల కు నష్టం కలుగుతుందని, వారి కొరకు " ఆటోడ్రైవర్ల సేవలో " పథకం అమలు చేసి సంవత్సరానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేక పోయినా ఈ పథకానికి 436 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రం లో దాదాపు 3 లక్షల మందికి లబ్ది చేకూర్చడం జరుగుతోందని, కర్నూలు జిల్లా లో 13,495 ఆటో డ్రైవర్ ల కు దాదాపు 20 కోట్లు పైగా ఖర్చు చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో ఉన్న పథకాలన్నీ సూపర్ హిట్ అయ్యాయి అన్నారు. కేవలం ఎన్నికలో హామీ ఇచ్చినవి మాత్రమే కాకుండా హామీ ఇవ్వని వాటిని కూడా చేస్తున్నారన్నారు. అందులో భాగంగా ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికలలో హామీ ఇవ్వనప్పటికీ కూడా ఆటో డ్రైవర్లకి సహాయం అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈరోజు వారికి "ఆటో డ్రైవర్ సేవలో " పథకం కింద 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. అర్హత ఉండి ఆటో డ్రైవర్ లకు ఎవరికైన పథకం లబ్ధి చేకూరని ఎడల వారు ఫిర్యాదు చేసే విధంగా గ్రీవెన్స్ సెల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలో 13,495 మంది డ్రైవర్ లకు 20 కోట్ల రూపాయలను వారి ఖాతాలో జమ చేస్తున్నారని తెలిపారు. నాయిబ్రాహ్మణులకు సెలూన్ ఉంటే 200 యూనిట్ ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా పిల్లలు చదువులకు తల్లులకు ఆర్థిక భారం కాకూడదు అనే ఉద్దేశ్యంతో ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే వారందరి ఖాతాలో కూడా డబ్బు జమ చేసే తల్లికి వందనం కార్యక్రమంను తీసుకొని రావడం జరిగిందన్నారు. నిరుద్యోగులు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న డి ఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఎంపికైన వారికి నియామక పత్రాలను కూడా అందచేయడం జరిగిందన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరిగిందని వివరించారు. అనంతరం కర్నూలు జిల్లాలో అర్హులైన 13,495 మంది డ్రైవర్ లకు 20.24 కోట్ల రూపాయల మెగా చెక్కును అందచేశారు. సమావేశంలో డీసీఎం ఎస్ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్, బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతి, డీటీసీ శాంత కుమారి, జెడ్పీసీఈఓ ఓ నాసర రెడ్డి , మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్,వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, అధికారులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# నేటి నుంచి డాక్టర్స్ ప్రీమియర్ లీగ్




మన గళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లాలో మొదటి సారి రాయల స్పోర్ట్స్ గ్రౌండ్ వేదికగా ఈ నెల 5వ తేదీ నుంచి డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నామని లీగ్ నిర్వాహకులు డాక్టర్ తిలక్ మహేష్, డాక్టర్ రవి కళాధర్,డాక్టర్ చంద్ర శేఖర్, డాక్టర్ రాఘవేంద్ర తెలిపారు. మొత్తం నాలుగు జట్లుగా ఏర్పడి క్రికెట్ మ్యాచులు ఆడతారు. పెడియాట్రిక్స్ పాంథర్, ఆర్థో బ్లాస్టర్స్, కె ఎం సి అల్యూమిని,డెంటల్ స్టిక్కర్స్ జట్లు ప్రీమియర్ లీగ్ పోటీల్లో తలపడనున్నాయి. జట్ల మధ్య పోటీలు ఇలా ఉన్నాయి. అక్టోబర్ 05వ తేదీన డెంటల్ స్టిక్కర్స్ వర్సెస్ కేఎంసీ అల్యూమిని జట్లు తలపడుతాయి. అదేవిధంగా అక్టోబర్ 12న ఆర్థో బ్లాస్టర్స్ వర్సెస్ పెడియాట్రిక్స్ పాంథర్, అక్టోబర్ 19న ఆర్థో బ్లాస్టర్స్ వర్సెస్ డెంటల్ స్టిక్కర్స్, అక్టోబర్ 26న కేఎంసీ అల్యూమిని వర్సెస్ పెడియాట్రిక్స్ పాంథర్, నవంబర్ 2న డెంటల్ స్టిక్కర్స్ వర్సెస్ పెడియాట్రిక్స్ పాంథర్, నవంబర్ 09వ తేదీన ఆర్థో బ్లాస్టర్స్ వర్సెస్ కేఎంసీ అల్యూమిని జట్లు క్రికెట్ పోటీ పడనున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశామని నిర్వాహకులు తెలిపారు.

# కాన్పూర్‌లో ఫుడ్ పాయిజన్.. ఆస్పత్రిలో చేరిన ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్



మన గళం కాన్పూర్: ఆస్ట్రేలియా ఏ జట్టుకు చెందిన ఫాస్ట్ బౌలర్ హెన్రీ థార్న్‌టన్‌కు ఫుడ్ పాయిజన్ అయ్యింది. దీంతో అతన్ని కాన్పూర్‌లోని ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్ట్రేలియా ఏ జట్టుతో ఇండియా ఏ వన్డే సిరీస్ ఆడుతున్న విషయం తెలిసిందే. థార్న్‌టన్ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడ్డాడు. సిటీలో ఉన్న రీజెన్సీ హాస్పిటల్‌లో చేర్పించినట్లు అధికారులు తెలిపారు. టీమ్ బస చేస్తున్న హొటల్‌లో ఆహారం తిన్న తర్వాత అతనికి ఉదర సంబంధిత సమస్యలు వచ్చినట్లు తెలుస్తోంది. తొలుత టీమ్ మేనేజ్మెంట్ ప్రాథమిక చికిత్స అందించింది. ఆ తర్వాత ఆస్పత్రిలో సీనియర్ల డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స కొనసాగింది. అయితే కాన్పూర్‌కు రావడానికి ముందే గ్యాస్ట్రో లక్షణాలతో థార్న్‌టన్ బాధపడుతున్నట్లు టీమ్ మేనేజర్ తెలిపాడు. ఈ ఘటన నేపథ్యంలో ఆస్ట్రేలియా టీమ్ మేనేజ్మెంట్ డైయిట్ ప్లాన్‌లో మార్పులు చేసింది. మరో ముగ్గురు ఆటగాళ్లు కూడా ఉదర సంబంధిత వ్యాధులతో బాధపడ్డారు. కానీ వాళ్లను ఆస్పత్రిలో చేర్పించలేదు. ఆస్ట్రేలియా ఏ, ఇండియా ఏ మధ్య జరిగిన రెండో వన్డేలో .. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆస్ట్రేలియా విజయాన్ని నమోదు చేసింది. 1-1 తేడాతో రెండు జట్లు సమంగా ఉన్నాయి. ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరగనున్నది.

# ఆటో కార్మికులకు ఆర్థిక భరోసా లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన కోడుమూరు ఎమ్మెల్యే





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లాలోని కోడుమూరు పట్టణంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆధ్వర్యంలో కోడుమూరు పట్టణంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేరుస్తూ "ఆటో డ్రైవర్ సేవలో" పథకం క్రింద లబ్ధి పొందిన లబ్ధిదారులకు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మొత్తం 854 మంది లబ్ధిదారులకు ఒక కోటి 25 లక్షల పదివేలు చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెల నుండి " స్త్రీ శక్తి పథకం " లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆటో డ్రైవర్ ల కు నష్టం కలుగుతుందని, వారి కొరకు " ఆటోడ్రైవర్ల సేవలో " పథకం అమలు చేసి సంవత్సరానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేక పోయినా ఈ పథకానికి 436 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రం లో దాదాపు 3 లక్షల మందికి లబ్ధిని చేకూర్చామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,90,669 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయంగా రూ.436 కోట్ల రూపాయల ఆర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని వారు సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో స్థానిక అధికారులు మరియు టిడిపి శ్రేణులు కార్యకర్తలు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# లంచ్ బ్రేక్.. బ్యాటర్లు మరోసారి విఫలం.. చిక్కుల్లో వెస్టిండీస్

మన గళం అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మూడో రోజు ఆటలో వెస్టిండిస్ బ్యాటింగ్ లైనప్ కకావికలమైంది. భారత బౌలర్లు విజృంభించడంతో లంచ్‌కు ముందే వెస్టిండీస్ కీలక బ్యాటర్లు వెనుదిరిగారు. ఒకానొక దశలో 46 పరుగల వద్ద ఏకంగా 5 వికెట్లు జార విడుచుకుని చిక్కుల్లో పడిపోయింది .

రెండో రోజున ఐదు వికెట్ల నష్టానికి 448 పరుగుల ఓవర్‌నైట్ స్కోరు సాధించిన భారత్ తన ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. విండిస్‌కు 286 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ క్రమంలో తమ రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన వెస్టిండీస్ బ్యాటర్లు మరోసారి దారుణంగా విఫలమయ్యారు. ఆదిలోనే చంద్రాల్ తన వికెట్ సమర్పించుకోవడంతో 12 పరుగుల వద్ద విండీస్‌కు తొలి దెబ్బ తిగిలింది. సిరాజ్ బౌలింగ్‌లో నితీశ్ రెడ్డికి క్యాచ్ ఇచ్చి అతడు వెనుదిరిగాడు. ఆ తరువాత రవీంద్ర జడేజా మూడు వికెట్లు, కుల్‌దీప్ యాదవ్ మరో వికెట్ తీయడంతో విండోస్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. లంచ్ సమయానికి వెస్టిండీస్ 5 వికెట్ల నష్టానికి కేవలం 66 పరుగులు మాత్రమే చేయగలిగింది. 220 పరుగులు మేర వెనకబడి చిక్కుల్లో పడిపోయింది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310